

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అన్నమయ్య

మంగళవారం | 20 మే 2025

పేజీలు 8




# ఇరిగేషన్ ఇదేమి పర్మిషన్...





- ◆ చెరువులలో మట్టి దోపిడీకి అధికారుల సంపూర్ణ సహకారమా?
- ◆ మీకెంత వారికెంత అంటున్న ప్రజలు,,,
- ◆ సామాన్యులకు ఇలాగే సహకరిస్తారా?
- ◆ అనుమతులు ఎక్కడికి,, రవాణా చేసేది ఎక్కడికి?
- ◆ రియల్ ఎస్టేట్ యజమానులకు ప్రత్యేక హెూదానా!
- ◆ రాజంపేట మండలంలో ఇష్టారాజ్యంగా మట్టి దోపిడి,,,

వడ్డించే వారు మన వారు అయితే ఎక్కడ కూర్చున్న అన్ని సమకూరుతాయి అన్నట్లు అధికారులు సహరిస్తే ఎలా దోచుకోవాలో రాజంపేట నియోజకవర్గం లో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది.రాజంపేట లో ఉన్న రియల్ ఎస్టేట్ యజమానులకు కొందరు అధికారులు సహకారం అందిస్తూ ఇస్తున్న పర్మిషన్‌లు చూస్తుంటే ఇరిగేషన్ ఇదేమి పర్మిషన్ అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

అనుమతులు ఇచ్చే సమయంలో కనీష నిబంధనలు పాటించకుండా కాసులకు కక్కుర్తి పడి అధికారులు వ్యవహరి స్తున్న తీరుతో విలువైన మట్టి వ్యాపా రాలకు అనువుగా మారిపోతుంది.మరి బడా వ్యాపారులకు సంపూర్ణ సేవా సహకారం అందిస్తున్న అధికారులు సామాన్య రైతులకు కూడా ఇలాగే సహకరిస్తారా అంటే మాత్రం ఏమో సార్ మాకు కనపడదు అనే డైలాగ్ వినిపిస్తుంది.

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రాజంపేట మండలం ఊటుకూరు చెరువు నుంచి విచ్చలవిడిగా మట్టిని కొల్లగొడుతుంటే చెరువులను గుంతలు గుంతలుగా దోచేస్తుంటే సంబంధిత అధికారులు కళ్ళకు గంతలు కట్టుకుని ఉండడం చాలా బాధాకరం. రియల్ ఎస్టేట్ వెంచర్లకు వేల ట్రిప్పులు వందల టిప్పర్లతో చెరువును ధ్వంసం చేస్తుంటే పర్యావరణాన్ని నాశనం చేస్తుంటే సంబంధిత అధికారులు నాది కాదు నాది కాదు అంటూ చేతులు దులుపుకోవడం చూస్తుంటే ఈమట్టి రవాణావెనుక పెద్దప్లానింగ్ ఉందని ప్రజలు ఆరోపిస్తు న్నారు. అసలు ఊటుకూరు చెరువు నుండి ఎక్కడ తోలేందుకు అనుమతులు తీసుకున్నారు, ఎక్కడికి తోలారు, అసలు ఏ సర్వే నెంబర్‌కు దరఖాస్తు చేసుకున్నారు, ఒకవేళ అనుమతి ఇచ్చిన వ్యాపార లావాదేవీల కోసం మట్టిని నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తుంటే సంబంధిత అధికారులు ఎందుకు పట్టించు కోవడంలేదని అనుమానాలు జోరుగా మిగతా 2లో



## చెరువులు, కుంటలను ప్లాట్లుగా విక్రయిస్తున్న ఆక్రమణదారులు

- వారిపై కఠినచర్యలు తీసుకోవాలని బీవైఎస్ డిమాండ్

- సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పణ

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణం పరిసర ప్రాంతాల్లో చెరువులను కబ్జాచేసి ప్లాట్లుగా తయారుచేసి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన బివైస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన్ యువసేన (బీవైఎస్) అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ మదనపల్లి మండలం,బసినికొండ పంచాయతీ,రామాచార్లపల్లి సమీపంలో రైతులకు మరియు వ్యవసాయానికి ఉపయోగపడే సాగునీరు చెరువులను,వంకలను,సాగునీటి కాలువలను కొంతమంది ప్రవేట్ వ్యక్తులు అక్రమంగా పూడ్చివేసి ప్లాట్లుగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటూ రైతులకు మిగతా 2లో

## ఉపాధి హామీ కూలీల ఆకలి కేకలు

2 లో



## ఆ మలుపులు ప్రమాదాలకు పిలుపులు

-అక్కడ పడితే ప్రాణాలను కోల్పోవాల్సిందే

**సంబేపల్లి,మేజర్ న్యూస్:** కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలో నారాయణరెడ్డి గారి పల్లి కు సమీపంలో ప్రకాష్ నగర్ కాలనీకి సమీపంలో ఉన్న జాతీయ రహదారిలో ని మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి ఇక్కడ పడితే ప్రాణాలు కోల్పోవాల్సిందే ఇప్పటికే ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన దాఖలాలు ఉన్నాయి ఒక సంవత్సరం క్రితం ఇరువురు ద్విచక్ర వాహనదారులు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు నిత్యం ఈ రహదారిలో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ మలుపుల వద్ద సంభందించిన అధికారులు సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయలేదు ఎదురుగా వస్తున్న వాహనాలు దగ్గరకు వచ్చేంతవరకు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాహనదారులు మిగతా 2లో



# తడిసిముద్దయిన టైలరింగ్ శిక్షణా కేంద్రం

## - శిక్షణకు అనువైన భవనాన్ని కేటాయించాలంటున్న మహిళలు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** నగర పంచాయతీ పరిధిలో 15 రోజులకు మునుపు అట్టహాసంగా ప్రారంభించిన టైలరింగ్ శిక్షణా కేంద్రం ఇటీవల కురుస్తున్న వర్షాలకు తడిసి ముద్దయింది.శిక్షణా కేంద్రానికి అనువైన స్థలం కేటాయించడలో అధికారులు విఫలమయ్యారని మహిళలు,స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.రెండు రోజులుగా కురుస్తున్న కొద్దిపాటి వర్షాలకే శిక్షణా కేంద్రం తడిచిపోవడంతోపాటు అందులో కుట్టుమిషన్లు వర్షపునీటితో నానిపోయాయి.కొద్దిపాటి వర్షానికే శిక్షణా కేంద్రం తడిసిపోవడంతో మున్ముందు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ఏ క్షణంలో భవనం కూలుతుందోనని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చేపట్టిన టైలరింగ్ శిక్షణకు అనువైన భవనాన్ని అధికారులు కేటాయించాలని మహిళలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చిట్వేలిలో వేధిస్తున్న స్టాంపులు కొరత




**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో స్టాంపులు అందక ప్రజలు తీవ్రస్థాయిలో ఇబ్బందులు పడుతున్నారు కార్యాలయం లోపల వెళ్లి ఎవరైనా సరే స్టాంపులు అడిగితే లేవు అని చెప్పడం వారు వంతు అవుతున్నది ఖచ్చితంగా కార్యాలయంలో స్టాంపులు అందుబాటులో ఉంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు బయట స్టాంప్ వెండర్స్ దగ్గరికి వెళ్లినప్పుడు వారు స్టాంప్ రుసుము కంటే అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని ఇది తమకు చాలా ఇబ్బంది కలిగిస్తుందని తీవ్ర ఆవేదన ఆందోళన ప్రజలు వ్యక్తం చేస్తున్నారు సబ్ రిజిస్టర్ కార్యాలయం సమస్యలకు నిలయంగా మారుతుంది ప్రభుత్వం విధించిన రుసుముల కంటే కూడా అధిక మొత్తంలో సిబ్బంది వసూలు చేస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు ముఖ్యంగా స్టాంపులు ప్రభుత్వం విధించిన రూ సుమ కు మాత్రమే . స్టాంపు వెండర్సు అమ్మే విధంగా వారికి ఆదేశాలు జారీ చేయాలని కార్యాలయ అధికారిని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు కార్యాలయంలో కనీసం నీటి సౌకర్యం కూడా లేకపోవడం ఇది ఇబ్బందికరంగా అక్కడికి పనులు కోసం వచ్చిన సిబ్బందికి ఇబ్బంది కలిగిస్తుంది అలాగే ముఖ్యంగా మరుగుదొడ్ల సౌకర్యం కార్యాలయం ఆవరణంలో అందుబాటులోకి తీసుకురావాలని అక్కడికి వచ్చిన మహిళలకు తీవ్రస్థాయిలో అసౌకర్యంగా ఉందని మరుగుదొడ్లు ఏర్పాటు చేసి ఎలాంటి అసౌకర్యం కలిగించిన విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుచున్నారు

# పాము కాటుకు కూలి మృతి





**లక్కిరెడ్డిపల్లె, మేజర్ న్యూస్:** మండలంలోని మద్దిరేవుల గ్రామం రెడ్డివారిపల్లెకు చెందిన వీరబల్లి వెంకటరమణ (44) రైతు కూలీ ఆదివారం అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా పాముకాటుకు గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు హుటాహుటిన రాయచోటి ఆసుపత్రికి తరలించగా చికిత్స నిమిత్తం మృతి చెందినట్లు స్థానికులు తెలియజేశారు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య బ్రతుకుతెరువు కొరకు కువైట్ కి వెళ్లినట్లు తెలిపారు. వెంకటరమణ మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# చెరువులు, కుంటలను ప్లాట్లుగా విక్రయిస్తున్న ఆక్రమణదారులు

**(మొదటి పేజీ తరువాయి)**తీవ్రనష్టాన్ని కలుగజేస్తున్నారన్నారు.దేశానికి ఎంతో ముఖ్యమైన రైతు పంట సాగుకు ఎంతగానో ఉపయోగపడే చెరువులు,వాగులు,వంకలు,కాలువలను కబ్జాదారులు మాయం చేస్తుంటే అధికారులు కళ్లు మూసుకొని ఉన్నారా అని ప్రశ్నించారు.కళ్ల ఎదుటే ఇంతటి అక్రమాలు జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదని పునీత్ ప్రశ్నించారు.ఒక రామాచార్లపల్లి సమీపంలోనే కాకుండా మదనపల్లి పరిసరాల్లో ఉన్న చెరువులు కాలువలు పరిస్థితి కూడా ఇలాగే ఉందని,మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా మదనపల్లిలో భూ కబ్జాలకు ఆస్కారం లేకుండా,భూ కబ్జాదారులను కబ్జాలు చేయకుండా చర్యలు తీసుకుంటామని చెప్తుంటే,మరి ఇంతటి కబ్జాలు ఎందుకు జరుగుతున్నాయన్నారు.బహుశా ఈ చెరువులకు సంబంధించి కబ్జాలు శాసనసభ్యుల దృష్టికి రాలేదేమో,కనీసం ఇప్పుడున్న శాసనసభ్యులు చెరువుల్లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే సబ్ కలెక్టర్ వెంటనే స్పందించి రైతులకు ఎంతగానో నష్టం కలిగిస్తూ చెరువులు,కాలువలు,వంకలు లేకుండా కబ్జాలకు పాల్పడుతూ అమ్మకాలు చేస్తూ అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై వెంటనే విచారణ జరిపించి వారిపై చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా అధికారులకు సిఫార్సు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బివైఎస్ నాయకులు హరికృష్ణ,శశి కుమార్,శ్రీనివాసులు, వినయ్,శివ,షేన్ షా,జిలాని బాషా,బ్రహ్మ,శశి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల ఆకలి కేకలు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఎలా ఉన్నప్పటికీ సామాన్య ప్రజల కష్టాలు తీరే విధంగా కనబడడం లేదని విమర్శలు వస్తున్నాయి దాదాపు ఉపాధి హామీ కూలీలకు 50 రోజుల నుండి కూలీలు రావడంలేదని అధికారులను అడిగితే తమకు తెలియదని తమ చేయవలసిన పనిని అంతా పూర్తి చేశామని ప్రభుత్వం ఎప్పుడు డబ్బు రిలీజ్ చేస్తుందో అప్పుడు మీకు వస్తుందని తెలియజేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అత్యంత వెనుకబడిన కులాలు అయిన గిరిజనులు ముఖ్యంగా ఉపాధి హామీ కూలీలు మీద ఆధారపడి జీవనం సాగిస్తూ ఉంటారు వారి జీవన విధానం పై పెను ప్రభావం చూపుతుంది మండల స్థాయి ఉపాధి హామీ సిబ్బంది పనితీరు బాగానే ఉన్నప్పటికీ తమకు కూలీలు అందుకనే ఇబ్బంది పడుతున్నామని ఈ సమస్య ఎప్పుడు తీరుతుందో తెలియడం లేదని తము మాత్రం పనికి వెళుతూనే ఉన్నామని తమ సమస్యకు పరిష్కారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలని ఉపాధి హామీ కూలీలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు సంబంధిత అధికారిని వివరణ అడగగా కేంద్ర ప్రభుత్వం ఎప్పుడైతే నిధులు విడుదల చేస్తుందో అప్పుడు మాత్రమే కూలీలకు వేతనం అందుతుందని తెలియజేయడం జరిగింది.

# ఆ మలుపులు ప్రమాదాలకు పిలుపులు



**(మొదటి పేజీ తరువాయి)**చెబుతున్నారు జాతీయ రహదారులు విస్తరణ చేసే సమయంలో సరి చేస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు సంబంధిత అధికారులు స్పందించి మలుపులు మెట్టల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# ఇరిగేషన్ ఇదేమి పర్మిషన్,,,,

**(మొదటి పేజీ తరువాయి)**వినిపిస్తున్నాయి. మరి ఊటుకూరు చెరువు నుండి అందరూ చూస్తుండగానే పట్టపగలే మట్టి తరలించుకుని రియల్ ఎస్టేట్ వెంచర్లకుతోలుతున్న మరి అధికారులకు కనిపించలేదు లేక సదరు వ్యాపారస్తుల విన్నపాలను ఆలకించారు తెలియదు కానీ సామాన్య రైతులకు అనుమతి ఇచ్చేందుకు సవాలక్ష వంకలు పెట్టే అధికారులు తమకు లాభం అందించే వ్యాపారస్తులపై మాత్రం ఎక్కడ లేని ప్రేమ కురిపిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఇరిగేషన్ సారు ఇదేం పర్మిషన్,,,**

చెరువులలో మట్టి తోలుకునేందుకు రైతులు పాస్ పుస్తకాలు దరఖాస్తు చేసి తమ పొలాలకు మట్టి తోలుకునేందుకు ఇరిగేషన్ అధికారులు అనుమతి ఇవ్వాల్సి ఉంది. అయితే ఊటుకూరు చెరువులో నుండి మట్టి తోలుకునేందుకు అధికారులు ఇచ్చిన పర్మిషన్ చూస్తే అధికారుల పని తీరు అర్థం అవుతుంది.800 క్యూబిక్ మీటర్లు మట్టి తోలేందుకు ఊటుకూరు చెరువు నుండి మన్నూరు పర్మిషన్ ఇచ్చారు.అయితే ఇక్కడ సర్వే నెంబర్ పొందుపరచ లేదు.అలాగే ఏడు ఎకరాలకు అనుమతి ఇచ్చారు.కేవలం 800 క్యూబిక్ మీటర్లు తోలుకోవచ్చుని తెలిపారు.మరి ఏ పొలం కు తొలారు,ఎంత తొలారు అని చూస్తే ఇక్కడ పొలం కు బదుకు రియల్ ఎస్టేట్ వెంచర్ కు తొలారు. అష్టా రాజ్యాంగ మండల పేపర్లతో పార్టీ కోలుకొని వెళ్లారు. అంటే ఇచ్చిన అనుమతులకు సదరు వ్యక్తులు చేసిన మట్టి రవాణాకు అసలు సంబంధమే లేదు. మరి ఇదే విషయంపై ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోకపోవడం చూస్తుంటే మట్టి పోతే పోయింది అధికారులకు మాత్రం బాగానే ముట్టింది అని పలువురు చర్చించుకుంటున్నారు.

**ఇష్టారాజ్యంగా అక్రమ రవాణా,,,**

అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి నీటి నిల్వలు లేకుండా భూగర్భ జలాలు అడుగంటిపోయినటువంటి పరిస్థితుల్లో వందల వాహనాలతో వెంచర్లు వేల ట్రిప్పులు మట్టితోలుతుంటే కళ్లకు గంతలు కట్టుకొని సంబంధిత శాఖ పనిచేస్తుందనీ, దానిమీద కంప్లైంట్ ఇస్తే చర్యలు తీసుకుని ఆలోచన కూడా అధికారులు చేయడం లేదని, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సంబంధిత సబ్ కలెక్టర్ , మండల తాహసిల్దార్ దీని పైన దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్తే మా వాళ్లు విచారించారు ఇచ్చారు అని ఎమ్మార్వో చెప్పారు అని, ఇరిగేషన్ ఈఈకి , ఏ ఈ దృష్టికి తీసుకెళ్లి ప్రశ్నించగా మేము ఎలాంటి పర్మిషన్ ఈరోజు ఇవ్వలేదు, అలాంటిది ఎవరన్నా తోలుతుంటే, వాళ్ల మీద పెనాల్టీ వేస్తామని స్థానిక ఏఈ అని తెలియజేశారు. కానీ ఉదయం 10 గంటలకు మాట్లాడిన మధ్యాహ్నం రెండు గంటలు అవుతున్నా యధా ప్రకారం మట్టి విచ్చలవిడిగా తోలుతూనే ఉన్నారనీ, అధికారుల యొక్క లోపాయ కారి ఒప్పందంతో తోలుతున్నారా? లేకుంటే బరితెగింప ప్రశ్నిస్తే ఏమవుతుందనేటువంటి ధోరణితో అధికారులు ముందుకు వెళ్తున్నారా అర్థం కాని పరిస్థితి లా ఉందని, వెంచర్లకు మట్టి తోలుతున్నట్టు ఆధారాలతో సహా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం వాట్సాప్ ద్వారా కంప్లైంట్ ఇవ్వడం జరిగిందనీ, పట్టపగలు వెంచర్లకు మట్టి తోలుతుంటే కళ్ళు మూసుకొని వ్యవస్థ పని చేస్తున్నటువంటి పరిస్థితి కూటమి ప్రభుత్వంలో సుస్పష్టంగా కనబడుతుందనీ, ఊటుకూరు పంచాయతీ పరిధిలో పంట పొలాలకు తోలుకుంటే వందల ట్రిప్పులు వేల ట్రిప్పులు టిప్పర్లు తిరగాల్సిన అవసరం ఉండదనీ, అలాకాకుండా రాజంపేట పట్టణం లో పబ్లిక్ గా పట్టపగలు వెంచర్లకు మట్టి తోలుతుంటే కూడా కనిపించకపోవడం వెనక ఉన్నటువంటి అంతర్యం ఏమిటో అధికారులు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందనీ కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూల భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
20 మే 2025



## వాహన దారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి -ఎస్ఐ వి.మల్లికార్జున రెడ్డి

**నందలూరు మేజర్ న్యూస్:** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని నందలూరు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. సోమవారం రేణిగుంట కడప జాతీయ రహదారి ఆల్విన్ కర్మాగారం వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే పరిమితకు మించి వాహనంలో ఎక్కించుకో రాదని ఆయన తెలిపారు. కార్లలో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ ఫోన్లో వాడ రాదని వాటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి అవి రహదారిపై ప్రయాణించే వారికి సూచనలు జారీ చేశారు. అలాగే మైనర్ లకు తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి నడపమని ప్రోత్సహించ రాదని అలా ఇవ్వడం ద్వారా ఏదైనా భారీ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఎస్ఐ తెలియజేశారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అవిలేని పక్షంలో జరిమానాలు భారీగా విధించడం జరుగుతుందని ఆయన అన్నారు.

## వీరబల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన జె.నరసింహా రెడ్డి



**వీరబల్లి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ వీరబల్లి మండలం ఎస్ఐగా జె.నరసింహా రెడ్డి సోమవారం వీరబల్లి పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈయన అన్నమయ్య సైబర్ క్రైమ్ సెల్ నుంచి బదిలీపై వీరబల్లికి వచ్చారు. ఈయన గతంలో సుండుపల్లి, రాయచోటి ఎస్ఐగా పనిచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ జె.నరసింహా రెడ్డి మాట్లాడుతూ వీరబల్లి మండలంలో శాంతిభద్రతలు పరిరక్షణ కోసం పనిచేస్తానని, అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు.

## కస్తూరమ్మకు ఉత్సవ పూజలు



**సుండుపల్లె మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పేదినేని కాలువ పంచాయతీ సత్రం వద్ద వున్న ఆలయంలో కొలువు దీరిన కస్తూరమ్మ అమ్మవారికి రెండు రోజుల తిరునాళ్ళ ఉత్సవాల పూజలు సోమవారం ఘనంగా ప్రారంభించారు. అమ్మవారి విగ్రహాన్ని శుద్ధి చేసి అభిషేక పూజలుచేసి పట్టువస్త్రాలతో అలంకరించారు. అనంతరం పూల మాలలు,నిమ్మకాయల, వేపాకు మాలలతో అమ్మ వారిని అలంకరించి కుంకుమార్చనలు చేసి భక్తులకు దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. రెండో రోజు మంగళవారం ఉదయం అమ్మ వారికి పూజలు కుంకుమార్చనలు చేయించి అలంకరణ చేయనున్నట్లు ఉత్సవాల నిర్వాహకులు తెలిపారు.

# వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టళ్లలో ఉండి చదువుకొని ఉత్తమ ర్యాంకులను సాధించడం జిల్లాకు గర్వకారణం

**-ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు భావితరాలకు మార్గదర్శకులు -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి, మేజర్ న్యూస్:** వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టళ్లలో ఉండి చదువుకొని ఉత్తమ ర్యాంకులను సాధించడం జిల్లాకు గర్వకారణమని, ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు భావితరాలకు మార్గదర్శకులని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో అన్నమయ్య జిల్లాలో వివిధ బిసి హాస్టళ్లలో ఉండి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుకొని ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను మరియు నగదు బహుమతిని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అందజేశారు.పీలేరు బీసీ హాస్టళ్లలో ఉండి ఇంటర్మీడియట్ చదువుకుని రాష్ట్రవ్యాప్తంగా రెండో ర్యాంకు మరియు జిల్లా వ్యాప్తంగా మొదటి ర్యాంకు సాధించిన సి. చిలకమ్మ, వాయల్పాడు లోని బీసీ హాస్టల్ లో పదవ తరగతి చదువుకుని రాష్ట్రవ్యాప్తంగా ఏడో ర్యాంకు మరియు జిల్లా వ్యాప్తంగా మొదటి ర్యాంకు సాధించిన పునీత, దేవలంపల్లి డిఎన్టి బాయ్స్ హాస్టల్లో చదువుకుని రాష్ట్రవ్యాప్తంగా ఏడో ర్యాంకు మరియు జిల్లా వ్యాప్తంగా మొదటి ర్యాంకు సాధించిన కిషోర్ బాబు లకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేసి జ్ఞాపికలను మరియు నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సురేష్ కుమార్, ఆ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర 2025పై జిల్లాలో విస్తృత అవగాహన కల్పించాలి : కలెక్టర్



**రాయచోటి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని.. యోగాంధ్ర 2025పై జిల్లాలో విస్తృత అవగాహన కల్పించడంతోపాటు, ముందస్తు ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం,వివిధ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు సంబంధించి స్టేట్ ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూప్ (ఎస్పిఎంజి),అన్ని కోర్టు కాంప్లెక్సుల్లో మరుగు దొడ్ల నిర్మాణం తదితర అంశాలపై సోమవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుండి సంబంధిత శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్ వీడియో సమావేశం నిర్వహించి ఆయా అంశాలలో తీసుకోవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు.

## భాకరాపేట లో ద్విచక్ర వాహనాలు తనిఖీ

**-ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు**

**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేటఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపాన సోమవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మీ ప్రాణాలు కాపాడుకొనుటకు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఎవరైనా ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన ఎడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని కావున ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.



## రేపు మదనపల్లె డివిజన్‌లో ప్రత్యేక విద్యుత్ అదాలత్

**- ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ యం.గంగాధరం**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్) ఆధ్వర్యంలో మదనపల్లె డివిజన్ పరిధిలో ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను రేపు అనగా మే 21 బుధవారం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఈ అదాలత్ జరగనున్నదని ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ కార్యనిర్వాహక ఇంజనీరు యం.గంగాధరం తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక అదాలత్ మదనపల్లె ఆపరేషన్ డివిజన్ పరిధిలోని మదనపల్లె ఆపరేషన్,మదనపల్లె రూరల్ మరియు మొలకలచెరువు సబ్ డివిజన్లకు సంబంధించిన వినియోగదారుల ఫిర్యాదులపై దృష్టి సారించనున్నదన్నారు.ఈ కార్యక్రమం డివిజన్ ఆఫీస్ కాంపౌండ్,సీటీయం రోడ్డులోని కార్యాలయంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించబడుతుందన్నారు.ఈ కార్యక్రమానికి చైర్ పర్సన్ రిటైర్డ్ జడ్జి వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి,ఆర్థిక సభ్యులు కె.రామమోహన్ రావు,సాంకేతిక సభ్యులు యస్.ఎల్.అంజనీ కుమార్,స్వతంత్ర సభ్యులు డబ్ల్యూ.విజయలక్ష్మి అదాలత్‌ను పర్యవేక్షించనున్నారన్నారు.ఈ అదాలత్‌కు సంబంధించి సిజిఆర్ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ ఫోరమ్) అధికారులు,సిబ్బంది హాజరుకానున్నారన్నారు.వినియోగదారులు తమ దీర్ఘకాలిక సమస్యలను వ్రాతపూర్వకంగా అందజేసి,ఈ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి దుర్మరణం



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాటి సుండుపల్లి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటనచోటు చేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే సుండుపల్లె ఎస్సై శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన సమాచారం మేరకు రాజంపేట నుండి సుండుపల్లె వైపు వస్తున్న ద్విచక్ర వాహనం సుండుపల్లె నుండి రాజంపేట వైపు వెళ్తున్న టాటా ఏస్ వాహనం ఎదురు ఎదురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న రాయవరం గ్రామానికిచెందిన మహమ్మద్ అక్కడికక్కడే దుర్మరణం పాలవ్వగా, ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న మరొకరికి గాయాలైనట్లు స్వల్ప గాయాలు అయినట్టు సుండుపల్లి ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు.

## జనుము విత్తనములు రైతులకు పంపిణీ

**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండలంలోని మాచుపల్లి రైతు సేవ కేంద్రాన్ని సోమవారం వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజు ఆకస్మిక చేపట్టి పలు రికార్డులు పరిశీలించారు ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు నాగరాజు మాట్లాడుతూ జనుము విత్తనములు కొరకై నమోదు చేసుకున్న రైతులకు మంగళవారం నుండి విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలిపారు అన్నదాత సుఖీభవ రైతుల వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి తెలియజేశారు రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఆకుకూరల పంటలు సాగు చేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జ్యోతి, చిన్నక్క భాగ్యలక్ష్మి, వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
మంగళవారం
20 మే 2025

# మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం : నల్లారి



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా నిర్వహిస్తున్నటు వంటి జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పీలేరు నియోజకవర్గ టిడిపి శ్రేణులతో మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొదటిసారి కడప గడ్డపై నిర్వహిస్తున్న మహానాడుతో రాయలసీమలో నూతనోత్సవాన్ని నింపుతుందని, చరిత్రలో నిలిచిపోయేలా పసుపు పండగ జరగనుందని, అన్నారు. రాయలసీమను పీడిస్తున్న నిరుద్యోగ భూతాన్ని సమూలంగా అంతం చేసి రాయలసీమలో హార్టికల్చర్, పరిశ్రమలు, డైరీలు తీసుకు రావడానికి కృషి చేస్తున్నామ నిఈ విషయాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని జగన్మోహన్ రెడ్డి బెదిరింపులతో ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్ర బాబు నాయుడు పై ఉన్న నమ్మకంతో మళ్ళీ పరిశ్రమలు నెలకొల్పడం జరిగిందని పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో చేయని అభివృద్ధి కూటమి ప్రభుత్వం 11 నెలల్లో చేసి చూపించిందని. ఈనెల 27, 28, 29 మూడు రోజులపాటు కడప వేదికగా జరిగే మహానాడుతో రాయలసీమ రూపురేఖలు మారలు ఉన్నాయని, పసుపు సైనికుల అంబరాన్నిఅంటే సంబరాల కార్యక్రమానికి నియోజవర్గంలోని 6 మండలాల పరిధిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు క్షేత్రస్థాయిలో తరలివచ్చి కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయిలో టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, మహిళా సంఘాలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతిష్టకు నోచుకోని గొల్లపల్లిలోని వెంకటేశ్వర స్వామి ఆలయం

– శ్రీవారి భక్తులు,ప్రజల అసహనం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్** : మండలంలోని గొల్లపల్లి గ్రామం నందు ఎంతో పురాతనమైన వెంకటేశ్వర స్వామి దేవస్థానం వెలసి ఉంది.గత ప్రభుత్వంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సహాయ,సహకారాలు అందించి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి గుడి నిర్మాణానికి 32 లక్షలు నిధులు మంజూరు చేయించారు.మంజూరైన నిధులతో గుడి నిర్మాణం పూర్తి చేశారు.ఆలయం పూర్తయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఆలయంలో వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట చేయకపోవడం పట్ల కర్ణాటకకు చెందిన పలువురు భక్తులు,స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మా ఇంటి ఇలవేల్పు వెంకటేశ్వర స్వామి ఆలయమని ఆలయ అభివృద్ధి కొరకు ప్రభుత్వం టిటిడి తరపున ఆలయం నిర్మిస్తున్నామని తెలపడంతో డిపాజిట్ గా గుడి నిర్మాణానికి టీటీడీకి ఎనిమిది లక్షలు ఇవ్వడంతో టీటీడీ వారి 32 లక్షలు ఇచ్చారని,మొత్తంగా 40 లక్షలుతో గుడి నిర్మాణం పూర్తి చేశారని,పూర్తి చేసిన గుడిలో విగ్రహ ప్రతిష్ట ఎందుకు చేయలేదని వారు అసహనం వ్యక్తం చేశారు.పురాతనమైన వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి దేవాదాయ శాఖ తరపున 18 ఎకరాలు భూమి కూడా ఉందని అయినా కూడా దేవాదాయ శాఖ వారు పట్టించుకోకపోవడంపై కర్ణాటక భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకే కుటుంబానికి చెందిన మేము 60 మంది వెంకటేశ్వర స్వామి గుడికి వచ్చి కూడా విగ్రహ ప్రతిష్ట లేని గుడిలో పూజలు చేసుకుని వెళ్లవలసిన పరిస్థితి వస్తోందన్నారు.ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి పూర్తయిన ఆలయంలో వెంకటేశ్వర స్వామి విగ్రహం ప్రతిష్టించాలని వారు కోరారు



## 18 మందికి ఉచిత కంటి శుక్లం శస్త్రచికిత్సలు

– లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో 18 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ నివేదితలు తెలిపారు.సోమవారం విజయవంతంగా కంటి శుక్లం ఆపరేషన్లు పూర్తిచేసుకున్న వారికి మందులు,సలహాలు అందించి వారిని వారి ఇండ్లకు పంపడం జరిగిందన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్థానిక లయన్స్ ఐ హాస్పిటల్‌లో కంటిలో శుక్లం వున్న 18 మందిని గుర్తించి వారికి ఉచిత కంటిశుక్లం శస్త్రచికిత్సలను నిర్వహించడంజరిగిందనిగుర్తుచేశారు.ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ నిరంతర యజ్ఞంగా ముందుకు తీసుకెళ్తోందని ప్రకటించారు.గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో కంటిలో శుక్లం రావడం వల్లఅంధత్వంతోఇబ్బందిపడుతున్న కుటుంబాలనందుకంటివెలుగులుఅందించే లక్ష్యంగా పనిచేస్తున్నట్లుస్పష్టంచేశారు.పిఆర్ఓ గౌతమ్‌రెడ్డి,సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

మండల బీజేపీ కార్యవర్గం నియామకం – పోతు గుంట రమేష్ నాయుడు



**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** పుల్లంపేట నందు పుల్లంపేట మండల బిజెపి కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకునే దిశలో మండల నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందని వారి సందర్భంగా తెలియజేశారు.పార్టీ సిద్ధాంతం పట్ల నిబద్ధతతో అందరూ పనిచేయాలని, పార్టీ ప్రతి ఒక్కరి కోసం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ కోసం పనిచేస్తుందని, ప్రతి కార్యకర్త కూడా మొదట దేశం తర్వాత పార్టీ సెల్ఫ్ లాస్ట్ దీనికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని వారు తెలిపారు. రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి తరపున పోటీ చేయడానికి సంస్థాగతంగా బలంగా తయారు కావాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అనంతరం మండల కార్యవర్గాన్ని నియమించడం జరిగింది. మండల అధ్యక్షులుగా మనోహర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిగా సాంబవు కిరణ్ కుమార్ ,నూకల పరమేష్ ఉపాధ్యక్షులుగా చొప్ప రాజారెడ్డి ,విష్ణువర్ధన్ ,భరత్ వర్మ, బుజ్జమ్మ కార్యదర్శులుగా తలపాక రెడ్డయ్య, మల్లికార్జున ,బాలాజీ , రమణ కోశాధికారిగా గుజ్జల బాలాజీ ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గడ్డం శంకర్ రాజు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాసులు మాజీ మండల అధ్యక్షులు సుబ్బయ్య శంకర్రాజు, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కూలడానికి సిద్ధంగా ఉన్న పశు వైద్యశాలలు

– పట్టించుకోని అధికారులు

**సంబేపల్లి, మేజర్ న్యూస్:** మండలపరిధిలోనిమోటకట్ల దేవపట్ల శెట్టిపల్లి పశు వైద్యశాలలు కూలడానికి సిద్ధంగా ఉన్నాయిపశువైద్యశాలలోపనిచేస్తున్న సిబ్బందిగదులలో కూర్చుని ఉండడానికి భయపడి వరండాలలోకూర్చొనివైద్యం చేయాల్సిన పరిస్థితినెలకొందని చెబుతున్నారు వర్షాకాలం అయితే మొత్తం తడిసి పోతున్నా యని సిబ్బంది వాపోతున్నారు మందులు కూడా నాని పోవడంతోఏంచేయాలో అర్థం కావడంలేదని చెబుతున్నారుపలుమార్లుసిబ్బంది సంబంధిత అధికారులకు తెలియ జేసిన ఎటువంటి ఫలితం లేదని పేర్కొం టున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కూలుతున్న పశువైద్యశాలలస్థానంలోకొత్తవాటిని ఏర్పాటు చేయాలని రైతులు సిబ్బంది కోరుతున్నారు.



# మదనపల్లెలో ఈనెల 22న మినీ మహానాడు పండుగ

- టిడిపి శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలి - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఈనెల 22వ తేదీ మదనపల్లెలో మినీ మహానాడు పండుగ నిర్వహించనున్నట్లు శాసనసభ్యులు ఎం. షాజహాన్ బాషా తెలిపారు.సోమవారం టిడిపి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 27,28,29 తేదీలలో కడపలో జరుగబోయే మహానాడు కార్యక్రమానికి సంబంధించి సమావేశంలోతెలిపారు.అంతేకాకుండాముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ముందస్తు మదనపల్లిలో మినీ మహానాడును ఈ నెల 22వ తేదీ మదనపల్లి ఎమ్మెల్యే నివాసం ప్రజావేదికలో నిర్వహించడం జరుగుతుందన్నారు.మహానాడు అంటే ప్రతి తెలుగుదేశం కార్యకర్తకి ఒక పండుగని,అలాంటి మహానాడును మదనపల్లిలో పండుగ వాతావరణంలో జరుపుకుందామన్నారు. ఉదయం 11 గంటల జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు జయప్రదంచేయాలనిఆయనపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులునాదెళ్లవిద్యాసాగర్,ఆర్.జె.వెంకటేష్,జంగాల వెంకట రమణ,నవీన్‌చౌదరి,బోనాసిజాన్‌బాబు,జెసిబిమధుసూదన్ రెడ్డి,చెంద్రాయుడు,బీదంగురునాథ్ యాదవ్,జీవి నాయుడు,సూదీళ్ల సుధాకర్,రైస్ మిల్ శశి,బాలమాలి శేఖర్,పూలకుంట్ల హరిబాబు పాల్గొన్నారు.

# అప్పు ఇచ్చిన వారిపై దౌర్జన్యం



అన్నమయ్య జిల్లా ఎస్పీకి మదనపల్లె బాధితుల వేడుకోలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మూడున్నర కోట్ల పైగా పలువురి దగ్గర అప్పులు తీసుకొని అప్పిచ్చిన వారిపైనే దౌర్జన్యానికి పాల్పడుతూ బెదిరిం పులకు గురి చేస్తున్న గ్యాంగ్ పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలంటూ మదనపల్లికి చెందిన సుమారు 30 మందికి పైగా బాధితులు సోమ వారం నాడు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు తమ గోడును విన్నవించారు.ఎస్పీకి ఫిర్యాదు చేసిన అనంతరం బాధితులు మీడియాతో మాట్లా డుతూ అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లి పట్టణానికి చెందిన రమేష్ భార్య కందుల సుజాత,ఆమె కుమారుడు కందుల సునీల్,నరేంద్ర భార్య సుంకర లావణ్య,పద్మప్రియ,గౌరీ,నాగరత్న,నలిని,నాగమణి తదితరులు పటణంలో ఉండే ఒంటరి మహిళలను, ఫ్యామిలీలను, వృద్ధులను సుజాత టార్గెట్ చేస్తూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని,పిల్లలకు ఫీజు కట్టాలని నమ్మబలికి వారి వద్ద నుండి అప్పు తీసుకోవడం ఇలా 30 మందికి పైగా మూడున్నర కోట్ల వరకు అప్పు తీసుకొందన్నారు. అప్పు ఇచ్చినవారు డబ్బులు అడిగితే సుజాత పైన కనబరిచిన గ్యాంగ్ తో వెళ్లి వారి ఇంటి వద్దకు వెళ్లి వారిని నానా రకాలుగా దూషించడంతో పాటు భయభ్రాంతులకు గురిచేసి అవమానకరంగా మాట్లాడుతోందని వాపోయారు.సుజాత గ్యాంగ్ బెదిరిం పులకు పాల్పడు తుండటంతో తట్టుకోలేక సమస్యను కోర్టుకు వేశామని అయితే మాపై కోర్టులో వేస్తారా అంటూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తు న్నారని వివరించారు.అలాగే రిటైర్డ్ మిలటరీ వ్యక్తి ఏకాంబర్ రెడ్డి వద్ద 60 లక్షలు అప్పు తీసుకుని వారి ఇంట్లో ఉంటూ బాడుగ అడిగినందుకు మదన పల్లి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై రేప్ కేసు పెట్టిందని మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.ఇలా అందరి దగ్గర అప్పులు తీసుకొని ఆమె దుబాయ్ వెళ్లిపోయిందని, పులివెందులలో కూడా ఆమెపై కేసు ఉందని వారు వివరించారు.జిల్లా పోలీసులు అధికారులు విచారించి మాకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఈ నెల 21న జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం



**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 21న రాజంపేట లోని వర్కింగ్ జర్నలిస్టులకు ఏరియా ఆసుపత్రిలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బచోటి భాస్కర్, ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు తెలియజేశారు. సోమవారం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో వారు మాట్లాడుతూ ఉరుకుల-పరుగుల జీవితంలో జర్నలిస్టులు తీవ్ర ఒత్తిడికి లోనై అనారోగ్యం పాలవుతున్నారని, వారి యోగ క్షేమాల కోసం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగేశ్వరరాజు పర్యవేక్షణలో 21వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటలకు ఉచిత వైద్య శిబిరం ప్రారంభం అవుతుందని, ఈ వైద్య శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులచే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యులుఈఅవకాశాన్ని సద్విని యోగం చేసుకొని ఆరోగ్యం వంతులుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు, ప్రధానకార్యదర్శిమందాశివయ్య, కోశాధికారి సునీల్, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీహరి, పాత్రికేయులు నాగేంద్ర ప్రసాద్, నరసింహా, మధు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టళ్లలో ఉండి చదువుకొని ఉత్తమ ర్యాంకులను సాధించడం జిల్లాకు గర్వకారణం

ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు భావితరాలకు మార్గదర్శకులు



**రాయచోటి, మేజర్‌న్యూస్ :** వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టళ్లలో ఉండి చదువుకొని ఉత్తమ ర్యాంకులను సాధించడం జిల్లాకు గర్వకారణమని, ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు భావితరాలకు మార్గదర్శకులని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో అన్నమయ్య జిల్లాలో వివిధ బిసి హాస్టళ్లలో ఉండి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుకొని ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను మరియు నగదు బహుమతిని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అందజేశారు. పీలేరు బీసీ హాస్టళ్లలో ఉండి ఇంటర్మీడియట్ చదువుకుని రాష్ట్రవ్యాప్తంగా రెండో ర్యాంకు మరియు జిల్లా వ్యాప్తంగా మొదటి ర్యాంకు సాధించిన సి. చిలకమ్మ, వాయల్పాడు లోని బీసీ హాస్టల్‌లో పదవ తరగతి చదువుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఏడో ర్యాంకు మరియు జిల్లా వ్యాప్తంగా మొదటి ర్యాంకు సాధించిన పునీత, దేవలంపల్లి డివన్టి బాయ్స్ హాస్టల్లో చదువుకుని రాష్ట్రవ్యాప్తంగా ఏడో ర్యాంకు జిల్లా వ్యాప్తంగా మొదటి ర్యాంకు సాధించిన కిషోర్ బాబులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేసి జ్ఞాపికలను మరియు నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సురేష్ కుమార్, ఆ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార నివేదికకు అధికారులు గైర్హాజరు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార నివేదికకు చిట్వేలు లో చాలామంది మండల అధికారులు గైర్హాజరు కావడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది మండలంలోని సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారం కాలేదని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ప్రజలు వెళుతున్నారు కానీ మండల స్థాయిలో జరిగే ఈ కార్యక్రమం సక్రమంగా జరిగితే జిల్లా స్థాయికి వెళ్లవలసిన అవసరం ప్రజలకు ఉండదు తాసిల్దార్ కార్యాలయంలో కేవలం రెవెన్యూ అధికారులు వ్యవసాయ శాఖ అధికారి తప్ప మిగతా ఎవరు మండల అధికారులు హాజరు కావడం లేదు తాసిల్దారుని వివరణ అడుగగా ఎంపీడీవో కార్యాలయంలో కూడా కార్యక్రమం జరుగుతుందని తెలియజేయడం జరిగింది ఎంపీడీవో కార్యాలయ ప్రజా సమస్యల పరిష్కార నివేదిక కార్యక్రమం జరుగుతుందని అనుకోవడం పొరపాటు అయింది అక్కడ మండలం అభివృద్ధి అధికారి లేకపోవడంతో విమర్శలు వస్తున్నాయి ఎంపీడీవో లేకపోయినప్పటికీ సంబంధిత కార్యాలయ అధికారులైన అక్కడ ఉండాలి ఐసిడిఎస్ హౌసింగ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మాత్రమే ఉండడం మిగతా విద్యా, విద్యుత్, రోడ్ల భవనాల శాఖ ,సాగునీటి



పారుదలశాఖ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీఅధికారులుడిఆర్‌డిఏఅధికారులుఫారెస్ట్ అధికారులు గైర్హాజరు కావడం తీవ్ర చర్చాంస్ నియ మైనది కనీసం కార్యాలయాలలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నివేదిక కైనా అధికారులు హాజరు కావాలి అలా హాజరు కాకపోతే సమస్యల పరిష్కారానికి అవకాశం తక్కువగా ఉంటుందని దీనిపై మండల మెజిస్ట్రేట్ తాసిల్దార్ ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు మండల అభివృద్ధి అధికారి పని తీరుపై కూడా విమర్శలు ఉన్నాయి స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం కేవలంపత్రికాప్రకటనలకు ర్యాలీలకు మాత్రమే పరిమితం అవుతుందని ఇది ఎంతవరకు సమంజసం అని ప్రజలు చర్చించు కుంటున్నారు ఉపాధి హామీ కూలీలకు కూడా వేతనం అందక తీవ్రస్థాయిలో ఇబ్బంది పడుతున్న విషయంపైకూడాదృష్టిసారించకపోవడం కూడా అధికారులపై విమర్శలు ఉన్నాయి ఉపాధి హామీ కూలి ఎప్పుడు వస్తుందో కూలీలకు తెలియక వారు ఎదురుచూస్తూ ఉన్నారు దాదాపు 50 రోజుల నుంచి ఉపాధి హామీ కూలి అందడం లేదని కూలీలు తెలియజేయడం జరిగింది ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఉపాధి హామీ కూలీలకు కూలి అందేలాగా చూడాలని ప్రజలు విన్నవించుకుంటున్నారు



# విశ్వం కళాశాల అధ్యాపకుడికి జే.ఎన్.టి.యు.ఏ డాక్టరేట్

– యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకల్లో ప్రదానం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం ,అంగళ్లకు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం నందు పనిచేస్తున్న బి.సురేష్ బాబుకు జేఎన్టీయూ అనంతపురం వారిచే డాక్టరేట్ పట్టా శనివారం రోజున ప్రధానం చేయడం జరిగింది.బి.సురేష్ బాబు మెడికల్ ఇమేజ్ ఫ్యూషన్ అనే అంశం మీద,చేసిన పరిశోధనలకుగాను మరియు తను శోధించిన అంశాలను ప్రముఖ ఎస్సీఐ జర్నల్స్ లో ప్రచురింపబడినవి.తన పరిశోధన ఎన్ హన్స్ డ్ ఫ్యూషన్ టెక్నిక్స్ ఆన్ మల్టీ మోడల్ మెడికల్ ఇమేజెస్ యుసింగ్ మోడ్రన్ ఆప్టిమైజేషన్ అప్రోచెస్ అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ 14వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు.ఈ సందర్భంగా సోమవారం విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్క అధ్యాపకుడు డాక్టర్ పట్టా తీసుకోవాలని,తద్వారా సమాజానికి ఉపయోగపడే ఎన్నో అంశాలను క్షుణ్ణంగా పరిశోధించి,ఉన్నత సమాజాన్ని తీర్చిదిద్దే కార్యక్రమంలో మీ వంతు కొంత జ్ఞానాన్ని పెంపొందించాలని,తద్వారా మెరుగైన సమాజాన్ని ఏర్పాటు చేయడంలో మీ వంతు కృషి చేయాలని తెలియజేశారు.అదేవిధంగా విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్‌డాక్టర్‌డి.రమణారెడ్డిమాట్లాడుతూ రాబోయే భావి తరాలకుకావలసిన టెక్నికల్ నాలెడ్జ్ అంశాలపై పరిశోధన చేయాలనిపిలుపునిచ్చాడు.అదేవిధంగాసురేష్‌బాబుకు కాలేజీమేనేజ్మెంట్,ప్రిన్సిపాల్,వివిధభాగాలడీన్స్,వివిధవిభా గాలఅధిపతులుఅధ్యాపకులుఅభినందనలు తెలియజేశారు.






## జిల్లా ఎస్పీని కలిసిన జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు

**కలకడ,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, సత్యాల రామకృష్ణలు మర్యాదపూర్వకంగా కలిసి అంబేద్కర్ చిత్రపటాన్ని ఇచ్చి శాలువతో సత్కరించారు. అనంతరం ఎస్పీతో పాలకుంట శ్రీనివాసులు సత్యాల రామకృష్ణలు జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై అందులో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగవంతం చేసి అలసత్వం లేకుండా అట్రాసిటీ కేసుల్లో చార్జిషీట్ లను నిర్ణీత కాలవ్యవధిలో దాఖలు చేసేవిధంగా చర్యలు చేపట్టాలని బాధితులకు



స్వతర న్యాయం చేయాలని చర్చించడంతో సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ ఎస్సీ,ఎస్టీఅట్రాసిటీకేసుల్లోవిచారణ అధికారులకుపలు సూచనలు చేయాలని అడిషనల్ ఎస్పీ కి ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారు.

## రైతులు పండ్ల తోట మొక్కలు సద్వినియోగం చేసుకోండి

**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలోని రైతులందరూ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం అందించే పండ్ల తోట మొక్కలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు ఎకరాల పొలం కలిగిన పేద రైతులకు ప్రభుత్వం ఉచితంగా పండ్లతోట పెంచుకునేందుకు వివిధ రకాల మొక్కలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు మొక్కలు కావలసిన రైతులు ఉపాధి హామీ కార్యాలయంలో సంప్రదించి పూర్తి వివరాలు పొందవచ్చు అన్నారు పాడి పరిశ్రమ అభివృద్ధికి పశు గ్రాశం పెంచుకునేందుకు గోకుల షెడ్డు నిర్మాణం పనులు చేపట్టి పశువులకు వాటి దాహం తీర్చేందుకు నీటి తొట్టెలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## వర్షపునీరు రోడ్లపై నిలువ ఉండకుండా చూడండి

– మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** గత కొన్ని సంవత్సరాల నుండి మురుగునీటి కాలువలో ప్రవహిస్తున్న నీటిని సరిగ్గా పట్టించుకో కుండా హెూటల్ నిర్వాహకులు వెనుక భాగం నందు శుభ్రం చేయకుండా ఉండడం తో కాలువలు స్తంభించిపోయాయి. దీంతో మురుగునీరు బెంగళూరు బస్టాండ్ రోడ్డుపైకి చేరాయి.ఆదివారం సెలవు కావడంతో కార్మికులు రాలేదు. సోమవారం ఉదయం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల మరియు కార్మికులతో సత్వర చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా కురిసినప్పుడు మురుగునీటి కాలువల్లో చెత్త పేరుకుపోయినప్పుడు వర్షపు నీరు, మురుగునీరు రోడ్లపైకి వస్తున్నాయని, దీంతో ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్నాం న్నారు. కావున ప్రజలు చెత్తను కాలువల్లో పడేయ కుండా మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసిన చెత్తకుండీల్లో వేయాలని సూచించారు.ఈ సమస్యకు శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.మున్సిపల్‌అధికారుల సైతం వర్షా కాలంలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్.ఆర్.షంషీర్,షేక్ సైదు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## టమోటా రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

– ప్రాసెసింగ్,పల్ప్ యూనిట్లు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరలు కల్పించాలి

– కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** టమోటా రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవడంతో మద్దతు ధరలు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కెబాషా డిమాండ్ చేశారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ టమోటో పంటను పెద్దఎత్తున ప్రభుత్వ,సాఫ్ట్ వేర్ ఉద్యోగులు సాగుచేయడం వలన చిన్న, సన్నకారు టొమోటో రైతులకు తీవ్రనష్టం వాటిల్లుతోందని, తద్వారా వారు అప్పులు ఊబిలో చిక్కుకొని రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల నుంచి రైతులు గట్టెక్కడానికి ప్రభుత్వం వెంటనే స్పందించి గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు.అంతే కాకుండా రైతుకు సమస్యగా మారిన జాక్పాట్ విధానాన్ని రద్దుచేసి,నాలుగు శాతం కమిషన్ మాత్రమే వసూలు చేయాలని సూచించారు. పంట ధరలు క్షీణించి నప్పుడు ప్రత్యామ్నాయంగా వారిని అదుకోవడానిక ప్రాసెసింగ్, పల్ప్ యూనిట్లు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరలు కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగుచేసిన టమోటో పంటకు పెట్టుబడులను కూడా రాబట్టుకోలేని దుస్థితి లోకి రైతులు నెట్టబడడం బాధాకరమ న్నారు. ఇలాంటి పరిస్థితులు అన్నదాత కుటుంబాలను ఆందోళనకు గురిచేస్తున్నాయని దేశానికి వెన్నెముకైన రైతన్న సంతోషంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులను అన్నివిధాల ఆదుకుంటామని హామీలు ఇచ్చి నేడు పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు కష్టాలలో ఉంటే స్పందించకపోవడం బాధాకరమన్నారు.పలుచోట్ల రైతులు పంటలు కోయకుండా వదిలి వేస్తున్నారని మరి కొంతమంది ధరలు లేక జాతీయ రహదారులు పక్కన పడవేయడం కలచివేస్తోందన్నారు.అన్నదాత కన్నీరు ప్రభుత్వానికి సమాజానికి మంచిది కాదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతుల దయనీయ పరిస్థితిపై స్పందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు పాల్పడిన దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## ఉద్దేశ్యపూర్వకంగానే హనుమాన్ శోభాయాత్రకు ఆటంకాలు సృష్టించారు

– దైవకార్యక్రమంలో పోలీసులు లాఠీఛార్జ్ చేయడం దురదృష్టకరం – బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి ఆరోపణ




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లెలో హనుమాన్ శోభాయాత్రపై జరిగిన లాఠీఛార్జీని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి ప్రకటించారు. సోమవారం పట్టణంలోని సొసైటీ కాలనీ నందు గల బిజెపి కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి,అసెంబ్లీ కన్వీనర్ భగవాన్,పార్టీ సీనియర్ నాయకులు గుత్తా హరికృష్ణ,బర్నేపల్లి రవికుమార్,పూల నాగరాజు, రూరల్ మండల అధ్యక్షులు తరిగొండ వెంకట రమణా రెడ్డి,నిమ్మనపల్లి మండల సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి,నిమ్మనపల్లి మండలం అధ్యక్షులు సునీల్ రెడ్డి,యువ మోర్చా నాయకులు కోసూరి భవానీలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ మదనపల్లిలో హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన శోభాయాత్రలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి,లాఠీఛార్జ్ చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు.పోలీసులు అనుమతి కోసం 15 రోజులు ముందే దరఖాస్తు చేసుకున్నామని అయితే ముందు రోజు రాత్రి రూట్ మ్యాప్ ను మార్చుకోమని పోలీసులు చెప్పడాన్ని తప్పుపట్టారు.కదిరి రోడ్డులోని టిప్పు సుల్తాన్ మైదానం ఎదుట జాతీయ రహదారి మీదుగానీరుగుట్టువారిపల్లివైపు హనుమాన్ శోభాయాత్ర వెళ్లకూడదని అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. కొందరు పోలీసులు ఉన్నతాధికా రులను తప్పుదోవ పట్టిం చారన్నారు.మదనపల్లి పాకిస్తాన్,పశ్చిమ బెంగాల్ కాదని, చరిత్రలో ఇప్పటి వరకు ఇలాంటి సంఘటన జరగలేదని గుర్తు చేశారు. హనుమాన్ భక్తులపై పోలీసులు చేసిన లాఠీఛార్జీని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అడ్డంకులు కలిగిస్తే హిందూ సమాజం సహించబోదని హెచ్చరించారు.ఇందుకుగాను మదనపల్లి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా భారీఎత్తున త్వరలోనే హనుమాన్ యాత్ర ప్రదర్శన నిర్వహిస్తామని,త్వరలోనే తేదీని ప్రకటిస్తామన్నారు. హనుమాన్ భక్తులపై జరిగిన లాఠీచార్జిని తేలిగ్గా తీసుకోబోమని స్పష్టం చేశారు.హనుమాన్ శోభాయాత్రపై కొందరు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే పోలీస్ అధికారులు అత్యుత్సాహం మరియు ఆఖరి నిమిషంలో రూట్ మార్చడం వల్లనే లాఠీఛార్జ్ జరిగిందన్నారు.ఈ సంఘటన హిందూ సమాజాన్ని భాదించిందని పేర్కొన్నారు.గతంలో ఎన్నడు పట్టణంలో ఇటువంటి చోటు చేసుకోలేదన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్యకు ఘనంగా నివాళి



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సభను రైల్వే కోడూరు పట్టణంలో సిఐటియుఆఫీస్ లో సిఐటియు మండల కార్యదర్శి, పి.జాన్ ప్రసాద్ అధ్యక్షతన సోమవారం సిఐటియు ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి, సీనియర్ కార్మిక నాయకులు, సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి లింగాల యానాదయ్య పూలమాలేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్ సిఐటియు జిల్లా నాయకులు ఏపీఎండిసి జేఏసీ పోరాట కన్వీనర్ ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య, విప్లవ దీక్షకు ఆయనొక ఉదాహరణ. చైతన్యస్ఫూరికి ఆయనోక ప్రతీక. సమసమాజ నిర్మాణమే జీవిత లక్ష్యంగా జీవితాంతమూ కృషిచేసిన మహానేత. ప్రజాశ్రేయస్సే కర్తవ్యంగా నడిచిన నిరాడంబర నిబద్ధజోధ. భూస్వామ్య కుటుంబం నుంచి వచ్చాడు, పేదల కోసం శ్రమించాడు. సైకిల్‌మీదే చట్ట సభలకు వెళ్లిన ప్రజానాయకుడు. ఆయన గురించి తెలుసుకోవడం రేపటితరానికి ఒకస్ఫూర్తి. ఆయనొక అరుణశిఖరం. విప్లవం కోసం మెరిసిన అరుణ పతాకం. సమసమాజ భావనకు ప్రతిరూపం.. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య. నెల్లూరు జిల్లా అలగానిపాడులో ఓ భూస్వామ్య కుటుంబంలో 1913 మే1 జన్మించిన సుందరయ్యది బాల్యం నుంచే పోరాట శైలి. తన కండ్ల ముందు ఏ అన్యాయం జరిగినా సహించేవాడు కాదు. కొన్ని కులాల వాళ్లను తక్కువగా చూడటం చులకనగా మాట్లాడం ఆయనకు నచ్చేది కాదు అంటరానితనం సామాజిక అసమానతలు సరికాదని చెప్పేవాడు. దళితులను ఇంట్లోకి ఎందుకు రానివ్వరని అమ్మతో తగాదా పడేవాడు. వ్యవ సాయ కార్మికులకు రావాల్సిన కూలి విషయంలో మోసం ఉందని గొడవపడేవాడు. దళితుల పేర్ల చివర వాడు అని ఎవరైనా అంటే వాగ్వాదానికి దిగేవాడు. సొంత గ్రామంలో భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా తిరగబడ్డాడు. భూమిలేని పేదలకు భూమిని పంచాలని కూలీ రేట్లు పెంచాలని పట్టుబట్టాడు. రేట్లు పెంచితే తర్వాత భూమిని పంచాలని వారు డిమాండ్ చేస్తారనే వాదన భూస్వాముల నుంచి వచ్చింది. కానీ ఆయన కూలి పెంపు పోరాటం చేసి ఆ తర్వాత భూపంపిణీ కోసం కూడా తిరుగుబాటు చేశాడు. సమానత్వం కోసం జరిగిన ఈ పోరాటంలో ఆయన దళితులతోనూ వెనుకబడిన కులాలతో కలిసి నిలబడ్డాడు. అప్పుడే కులానికి చిహ్నమైన తన పేరులో నుంచి సుందర రామిరెడ్డిని తొలగించుని సుందరయ్యగా మారాడు. జాతియోద్యమం పిలుపుతో సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా తరగతులను వెళ్లకుండా బహిష్కరించాలని విద్యార్థులను కోరాడు. అప్పటికి ఆయన వయసు పదమూడేండ్లు. కాలక్రమేణా సుందరయ్యను కమ్యూనిస్టు ప్రణాళిక ఎంతగానో ప్రభావితం చేసింది. దాన్ని చదివాక కమ్యూనిజమే సరైన రాజకీయ దృక్పథమని నిర్ణయించు కున్నాడు. దీనికి లోతైన అవగాహన అవసరమని గ్రహించి మార్క్సిజం-లెనినిజం అధ్యయనంపై దృష్టి పెట్టాడు. సుందరయ్యను కమ్యూనిస్టుగా తీర్చిదిద్దింది అమీర్ హైదర్‌ఖాన్. అప్పటి నుండి అంచలంచెలుగా మహా కమ్యూనిస్టు నేతగా ఎదిగాడు. స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నాడు. దేశ పరిస్థితులను అవగాహన చేసుకు నేందుకు చరిత్రను అర్థశాస్త్రాన్ని అధ్యయనం చేశాడు. అంతేకాదు సాహి త్యాన్ని పోరాటాల చరిత్రను చదివాడు. కమ్యూనిస్టు ఉద్యమంలోకి దూకాడు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సుందరయ్య నాయకత్వం వహించాడు. రజాకార్ల అమానుషం భూస్వాముల ఆకృత్యాలు దేశ్‌ముఖ్‌ల వేధింపులతో విసిగిపోయిన పల్లె ప్రజలు కమ్యూని స్టులతో కలిసి కదం తొక్కడంలో సుందరయ్యది కీలకపాత్ర. అప్పటిదాకా ఫ్యూడల్ నిజాం హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ యూనియన్‌లో విలీనం చేయడానికి మొండికేసిన నిజాం చివరికి కమ్యూనిస్టులు పోరాటంతో భారత మిలిటరీ జోక్యంతో తలొగ్గక తప్ప లేదు. హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేసిన తర్వాత కమ్యూనిస్టులు తెలంగాణలో పది లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం తర్వాత కమ్యూనిస్టులు బలపడ్డారు. అప్పటికీ తెలంగాణ కమిటీకి సుందరయ్యే నాయకత్వం వహిస్తున్నారు. 1955 ఎన్నికల్లో కమ్యూనిస్టులకు మంచి ఫలితాలు వచ్చాయన్నారు. దేశంలో మొట్టమొదట ప్రతిపక్ష నేతగా సుందరయ్య ప్రజాప్రతినిధిగాఎన్నికై పార్లమెంట్‌లోనూ శాసనసభలోనూ ప్రజా సమస్యలపై తనదైన శైలిలో స్పందించేవారు. పార్లమెంట్‌కు కూడా ఆయన సైకిల్‌పైనే వెళ్లేవారు. అని కొనియాడారు ప్రతిరోజూ సరైన సమయానికి చేరుకు నేవారు. రావడానికి ముందే దిన పత్రికల్ని చదివేవారు. ఆరోజు పార్లమెంట్ వ్యవహారాలకు సంబంధించిన అన్ని పేపర్లను క్షుణ్ణంగా పరి శీలించి సిద్ధం చేసుకుని వచ్చేవారు. ఆయన ప్రసంగాలను ప్రతిపక్షసభ్యులు కూడా చాలా శ్రద్ధగా వినేవారు. శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు కూడా ముఖ్యమంత్రి ఇంటికి సైకిల్‌పైనే వెళ్లేవారు. సైకిల్‌పైనే తిరుగుతూ పనులన్నింటినీ సకాలంలో పూర్తిచేయడం అందరినీ ఆశ్చర్యపరిచేది. పార్లమెంట్ అసెంబ్లీలో ఇరవైయేండ్ల పాటు ప్రజావాణిని వినిపించారు. పార్లమెంటరీ కార్యక్రమాల్లో భారత విప్లవోద్యమ పాత్ర పరిమితుల గురించి ఆయనకు స్పష్టమైన అవగాహన ఉండేది. బాధ్యతయుతమైన విమర్శ ఎలా ఉండాలో ప్రత్యామ్నాయ సూచనలు ఎలా చేయాలో పార్లమెంట్ బయట జరుగుతున్న ప్రజాపోరాటాలను ఎలా ప్రతిధ్వనింప చేయాలో సుందరయ్యఆచరణలోచూపారు. కమ్యూనిస్టు పార్లమెంట్ సభ్యుడు ఎలా ఉండాలన్న దానికి ఒక చక్కని ఉదాహరణ సుందరయ్య. కమ్యూనిస్టు పార్టీలో అతివాద ులు మిత వాదుల చీలికల తర్వాత తను నమ్మిన సిద్ధాంతంతో 1964లో ఏర్పడిన సీపీఐ,ఎం లోనే తుదిశ్వాస వరకు కొనసాగారు. పార్టీ అఖిలభారత తొలి ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం నాయకత్వం అందించారు. భూస్వామ్య కుటుంబం నుంచి వచ్చినా ఎంతో కార్యదీక్షతో కార్యకర్తలతో మమేకమై పేదల కోసం పనిచేసిన నేతగా గుర్తింపు పొందారు. ఆయన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. కులరహిత సమాజం,మ భూస్వామ్య దోపిడీ పీడనలు పాలకవర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆయన చేసిన అలుపెరగని పోరాటం చూపిన తెగువ ఆయన్ను చరత్రిలో చిరస్థాయిగా నిలిపాయి. జీవితమంతా కచ్చితమైన క్రమశిక్షణ, కమ్యూనిస్టు విలువలను పాటించిన నాయకుడు. ప్రజలే తన బిడ్డలగా భావించి పిల్లలు లేకుండా తన భార్యను ఒప్పించి ఆపరేషన్ చేసుకున్నారు. తన సతీమణి లీలావతి,సిపిఎంలోపనిచేశారు. ప్రజారాజ్యంలో విశాలాంధ్ర లక్ష్యంగా ఉంచుకొని పని చేశారు, ఆంధ్రప్రదేశ్లో నీటి పంపకాలపై సమగ్రంగా అధ్యయనంచేసి పుస్తకాల రాశారు. నేటికీఆచరణయోగ్యంగాఉన్నాయి. ఆసాధారణ మైన త్యాగాలు చేసిన అత్యున్నత నేత. 1985 మే19న అనారోగ్యంతో అమరులయ్యారన్నారు. కృష్ణా నదిలో లక్షలాదిమంది ఎర్రసైన్యం నివాళులర్పించింది అన్నారు. మతతత్వానికి,కులతత్వానికి, ఉగ్రవాదానికి, భూస్వామ్య, పెట్టబడుదారి విధానానికి వ్యతిరేకంగా పోరగడం, శ్రమజీవుల హక్కుల కోసం పోరాడటమే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ,బిల్డింగ్ వర్కర్స్‌యూనియన్‌కన్వీనర్‌బండారు రాజశేఖర్ సిఐటియు ఓబులవారిపల్లిమండలకార్యదర్శి,నాకి పోగు పెంచలయ్య, సిఐటియు, జిల్లా కమిటీ సభ్యులు, మద్దెల ప్రసాదు, వ్యవసాయ కార్మిక సంఘం, మండల నాయకులు, బొజ్జ శివయ్య, డివైఎఫ్ఐనాయకులు, పాముూరు నవీన్, ఆటో యూనియన్‌నాయకులు,మురళి,ఎర్రిపోగు,సుబ్బ రాయుడు,పి. కేశవులు, పి ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య కళాశాల విద్యార్థులకు జేఎన్టియుఏ గోల్డ్ మెడల్స్

– ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రదానం – విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం







**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** జవహర్లాల్ నెహ్రూ టెక్నా లజికల్ యూనివర్సిటీ అనంతపూర్ పరిధిలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మదనపల్లి విద్యార్థులు అన్ని కళాశాలలతో పోటీపడి అకాడమిక్సలో అత్యధిక శాతం పొందినందుకు యూనివర్సిటీ గోల్డ్ మెడల్స్ సాధించారు. సోమవారం యూనివర్సిటీ స్నాతకోత్సవంలో భాగంగా గోల్డ్ మెడల్స్ ఏపీ గవర్నర్ చేతుల మీదుగా అందు కున్నారు. 2020 – 24 బ్యాచ్చుకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఎం.రమ్యలక్ష్మి మరియు సివిల్ ఇం జనీరింగ్ విభాగంలో ఎస్.సాజిద్ మురాద్ గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి మాట్లా డుతూ తమ కళాశాల విద్యార్థులు అత్యధిక శాతం మార్కులు సాధించి,గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాలు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ విద్యార్థులు ముమ్మందు మరిన్ని పతకాలు కైవసంచేసుకోవాలనిఆయనఆకాంక్షించారు. ఈ విద్యార్థులను కళాశాల యాజమాన్యం,డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ కే.సతీష్‌బాబు,డీన్స్,విభాగా ధిపతులు,అధ్యాపకులు అభినందించారు.

# ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు మాకం అశోక్ కుమార్ మృతి

– నివాళులర్పించిన వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు,పారిశ్రామికవేత్త మాకం అశోక్ కుమార్ (75) మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మాకం అశోక్ కుమార్ స్వగృహం వద్ద పార్దివ దేహానికి నివాళి అర్పించి,కుటుంబ సభ్యులను నిస్సార్ అహమ్మద్ పరామర్శించారు. ఈ సందర్భంగా మాకం అశోక్ కుమార్ తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆదివారం ఉదయం మదనపల్లె నుండి కంచి కామాక్షమ్మ దర్శనార్థం కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి, కామాక్షమ్మ అమ్మవారిని దర్శనం చేసుకుని సాయంత్రం తిరుగు ప్రయాణంలో వేలూరు సమీపంలో ఆశోక్ కుమార్ తీవ్ర అస్వస్థత గురయ్యారని, కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకుని వెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందడం బాధాకరమన్నారు. మాకం అశోక్ కుమార్ మదనపల్లె పట్టణంలో ఆర్యవైశ్యులకు సంబంధించి ప్రముఖ వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారని నీతి,నిజాయితీతో పలు వ్యాపారాలు చేస్తూ ఆదర్శనీయులుగా గుర్తింపు పొందారన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేశారని కొనియాడారు. మాకం అశోక్ కుమార్ మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు. నిస్సార్ అహమ్మద్ తోపాటు గ్రానైట్ మహేష్,పాండు, యూనస్, సాధిక్, అబ్దుల్లా,జబి,ఖాజ్రి వైసిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తొలినెల వేతనంతో చైతన్య చిన్నారులకు యూనిఫాం వితరణ

– ఆదర్శంగా నిలిచిన సాఫ్ట్ వేర్ ఉద్యోగిణి సువారపు అంకిత






**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని వేంపల్లెలో నివాసం ఉండే సువారపు చలపతి సాధారణ ఆటోడ్రైవరుగా జీవనం సాగిస్తూ తన ముగ్గురు కుమార్తెలను కష్టపడి చదివించుకుంటున్నారు. చలపతి పెద్దకుమార్తె సువారపు అంకిత తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా చదువుకొని బీటెక్ పూర్తిచేసి సాఫ్ట్వేర్ ఉద్యోగంలో చేరి తన మొట్టమొదటి జీతాన్ని మదనపల్లెలోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు ఆశ్రయం పొందుతున్న చిన్నారులకు తనవంతు సహాయంగా 35 జతల యూనిఫామ్స్ వితరణ చేసి దాతృత్వాన్ని చాటుకుంది. ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లా డుతూసొంత లాభం కొంత మానుకొని తోటి వారికితోడ్పడవోయ్..!అనే నినాదం స్ఫూర్తితో అంకిత తన మొట్టమొదటి జీతాన్ని ఇలా చిన్నారులకే వెచ్చించడం నేటి యువతకి ఆదర్శమన్నారు. సమాజం పట్ల వారికున్న అంకితభావానికి హృదయ పూర్వకంగా అభినందిస్తున్నామన్నారు. అంకితలో ఇలాంటి భావాన్ని ఏర్పరిచిన తల్లిదం డ్రులైనటువంటి చలపతి దంపతులను అభినందిస్తూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జ్ఞాపికను సంస్థ వ్యవ స్థాపకులు ఎంపీ ఆనందన్ అందజేశారు.

# వెలుగు సంస్థలో ఆశ్రయం పొందుతున్న మహిళ అదృశ్యం

– సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగుసంస్థలోనివృద్ధాశ్రమంనందుఆశ్రయంపొందుతున్న చంద్ర శేఖర్ భార్య ఎం.ఉమాదేవి వయస్సు (50) సోమవారం ఉదయం 10గంటలకుచికిత్స కొరకు ప్రభుత్వాసుపత్రికి వెలుగు ఏ.ఎన్.ఎం గీత ఓ.పీ తీసుకొని సైక్రి యాటిస్టు రాధిక దగ్గర చూపించుకొని వెంటతీసుకొస్తుండగాసుమారు10.55గంటల మధ్యఅక్కడి నుండి తప్పిపోయిందని వెలుగు సెక్రటరీ ఎం ఉదయ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆమెతెల్లగా,సన్నగాపెద్దబొట్టు,క్రాఫ్‌కటింగ్ చేసుకొని ఉంటుం ద న్నారు. నీలం రంగుఅంచు,పసుపురంగుచీరధరించింది. పైతెలిపినస్త్రీఎక్కడైనాకనబడినచో 779999 6609,9618989271,8105823931తదితరనెంబర్లకుసమాచారంఇవ్వాలనిఆయన కోరారు.

# శ్రీ పోతు కొండ సిద్దేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్టకు ముఖ్యఅతిథిగా చమర్తి







**రాజంపేట,మేజర్‌న్యూస్ :** సోమవారం రాజంపేట నియోజకవర్గం నందు పర్యటిస్తూ శేషన్నగారిపల్లె గ్రామస్తుల ఆహ్వానం మేరకు శేషన్నగారిపల్లి నందు నూతనంగా నిర్మించిన దేవాలయం నందు శ్రీ పోతుకొండ సిద్దేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టకు ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా విగ్రహ ప్రతిష్ట లో పాల్గొని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. ముఖ్యంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహం గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. అంతేకాకుండా ప్రజలకు ఆయురారోగ్యాలు ప్రసాదించి సుభిక్షంగా ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.





# సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడాలి

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడి వాటిని బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగు తోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులనునూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దం ˇఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించా లన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతోవచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకుస్నాక్స్,వాటర్‌బాటిల్,టీసౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ : ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగి ంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు : లక్కిరెడ్డిపల్లి మండలం దిగువ రామాపురం గ్రామానికి చెందిన లలితారాణి రేషన్ కార్డు నందుఆన్లైన్‌లోతన పేరు చూపిస్తున్నా కూడా రేషన్ ఇవ్వడం లేదని,పరిశీలించి సమస్యను పరిష్కరించి రేషన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. వీరబల్లిమండలం సోమవరం గ్రామం బోయపాటివాండ్లపల్లెకుచెందినపరిటాల ఆదెమ్మ తనకు వితంతు పింఛనును పునరుద్ధరించ వలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. పీలేరు పట్టణానికి చెందిన సి. సలీమా, బిపిఎల్ కు చెందిన తమకు ఉన్న సొంత స్థలంలో ఇంటిని నిర్మించుకోవడానికి ప్రభుత్వం ద్వారా ఇల్లుమంజూరుచేయాలనిజిల్లాకలెక్టర్‌కు విన్నవించుకున్నారుసంయుక్తకలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్‌డిసి రాఘవేంద్ర,వివిధశాఖలజిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఉంటాం



### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి – పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పోలీసుప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు నిర్వహించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచివచ్చినఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త అత్తారింటి వేధింపులు, భూ–ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపించాలని, ఎస్పీ పోలీసు అధికారు లను ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి,వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్‌కార్యాలయాలలోఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని, బాధితులకు అండగా ఉంటామని, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.

## మిట్స్ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రదానం

– ప్రశంసించిన కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి

**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లులోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న ఈరపనేని గాయత్రికి తమిళనాడులోని వేలూరు ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ,వేలూరు యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్అండ్ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ విభాగము నుంచి పీహెచ్‌డీ పట్టా లభించిందనికళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ(డిజైన్అండ్‌డెవలప్మెం ట్ అఫ్ స్కిన్ క్యాన్సర్ క్లాసిఫికేషన్ ఫ్రేంవర్క్ యూసింగ్‌బయోఇన్స్పయిర్డ్ మెథడ్స్ అండ్ డీప్ లెర్నింగ్ మోడల్స్) అనే అంశంపైఅక్కడే పని చేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.ఎల్ ఆర్తిపర్యవేక్షణలో చేసిన పరిశోధనను గాను డాక్టరేట్ అందజేసినట్లుఆయనతెలిపారు. ఈ. గాయత్రిని కరెస్పాండంట్ డాక్టర్ ఎన్. విజయభాస్కర్‌చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్‌డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతిడాక్టర్ శ్రీదేవి అభినందనలు తెలియజేశారు.



## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664